**LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING**
**(AUTONOMOUS)**
Accredited by NAAC with 'A' Grade, ISO 9001:2015 Certified Institution
Approved by AICTE, New Delhi and Affiliated to JNTUK, Kakinada
L.B.Reddy Nagar, Mylavaram-521230, Krishna Dist, Andhra Pradesh, India

# DEPARTMENT OF NSS

## NSS Special Camp: March 2022 Complete Report

**Day-1: (21/03/2022) Monday**

**Activities: Inauguration, Tree Plantation & Plastic awareness Program**

a) Tree Plantation

b) Distribution of Saplings to Public & Tree plantation

c) Plastic Awareness program and distribution of jute bags

The above mentioned programs were conducted at MPUP School, Ganapavaram.

Dr. K. Harinadha Reddy, Vice-Principal attended the program, planted a sapling in the school premises and distributed saplings to the public. Dr. B Siva Hari Prasad, NSS Programme officer coordinated the event by conducting Rally on safe forest on the occasion of world forest day and rally on plastic awareness program by distributing jute bags to Ganapavaram public. NSS In-charges, NSS Volunteers and teachers attended this event.




**Dr. K. Harnadha Reddy, Vice-Principal along with MPUP School H.M & NSS Program Officer Addressed during Inaugural function at school**




**Tree plantation at Ganapavaram MPUP school**




**Rally on World Forest Day along with NSS Volunteers at Ganapavaram Village**

**Press Clippings (Day-1)**

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**గణపవరం(మైలవరం):** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అదేవిధంగా ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. హరినాథరెడ్డి తెలిపారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల దత్తత గ్రామం మైలవరం మండలం గణపవరంలో వారం రోజులు నిర్వహించే స్పెషల్ క్యాంప్‌ను సోమవారం ప్రారంభించారు. మొదటి రోజు అటవీ దినోత్సవం సందర్భంగా గ్రామంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ మెగా ర్యాలీ నిర్వహించి చెట్ల నుంచి మానవులకు కలిగే ఉపయోగాలను గ్రామస్తులకు వివరించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో హెచ్ఎం సుప్రీకుమారి ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు. కళాశాల ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి.శివ హరిప్రసాద్ పాల్గొన్నారు.

**రీసర్టిఫికేషన్ ఆడిటింగ్**

మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఐఎస్ఓ 9001-2015 రీ సర్టిఫికేషన్ ఆడిటింగ్ సోమవారం జరిగింది. లీడ్ ఆడిటర్ ఎల్.నాగరాజు కళాశాలలో వివిధ విభాగాల పని తీరు, వారు అవలంబిస్తున్న స్టాండర్డ్స్ కూలంకషంగా పరిశీలించారు.

సాక్షి Tue, 22 March 2022
https://epaper.sakshi.com/c/66967381

ఈనాడు
epaper.eenadu.net

## ప్లాస్టిక్‌ను నివారించాలి



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఉప ప్రిన్సిపల్, విద్యార్థులు

**మైలవరం, న్యూస్‌టుడే:** పర్యావరణానికి ప్రమాదకరంగా మారిన ప్లాస్టిక్‌ను నివారించటానికి అంతా కృషి చేయాలని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఉప ప్రిన్సిపల్ హరినాధ రెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల దత్తత గ్రామమైన గణపవరం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. వారం రోజుల ప్రత్యేక శిబిరాన్ని సోమవారం ప్రారంభించారు. గ్రామస్థులకు జ్యూట్ సంచులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయురాలు సుప్రియ, ప్రోగ్రాం అధికారి బి.శివహరిప్రసాద్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

Date : 22/03/2022 EditionName : ANDHRA PRADESH ( KRISHNA ) PageNo :

**Day 2: (22/03/2022) Tuesday**

**Activity: World water day and survey on school dropouts**

On Day-2, as part of NSS Special Camp, a rally was organized on "**Save Water and Save Rivers**" among Ganapavaram villagers. NSS Volunteers conducted survey on dropouts and covid effected people and their present status after affected with covid. Dr. B Siva Hari Prasad, NSS Programme Officer coordinated the event.




Rally was organized by Dr B Siva Hari Prasad, NSS Program officer along with Dept in charges and NSS Student Volunteers.

Our college NSS volunteers and Program officer created awareness to Ganapavaram village people about rain water conservation and rain harvesting methods, Renovation of traditional and other water bodies, Reuse and borewell recharge structures and watershed developments.







**Slogans to public to save water**

## Press Clippings (Day-2)

### ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం

మైలవరం: లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ఎన్విరాన్‌మెంట్ క్లబ్ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థులకు భూగర్భ జలాల ప్రాముఖ్యతపై పోస్టర్ ప్రజంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కే అప్పారావు మాట్లాడుతూ ఈ ఏడాది వాటర్ డే థీమ్ మేకింగ్ ద ఇన్విజబుల్, విజబుల్ నేపథ్యం గురించి తెలియజేస్తూ భూగర్భ జలాల ఉపయోగం, భూగర్భ జాలాలను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, వాటిని ఎలా సంరక్షించుకోవాలి, భూగర్భ జలాల మట్టాన్ని పెంచే పద్ధతులను వివరించారు. మొక్కలను పెంచడం, ఇంకుడు గుంతలను ఏర్పాటు చేయడం, రసాయన ఎరువులు వాడకుండా ఉండటంను రెడ్యూస్ రిసీవ్ అండ్ రిసైకిల్ పద్ధతులను పాటించడం తదితర విషయాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రకృతి క్లబ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ షాహిద్ నీలోఫర్, డాక్టర్ వీ భాగ్యలక్ష్మి, డీన్ అకాడమిక్స్ డాక్టర్ ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు. మైలవరం మండలం గణపవరంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్‌లో భాగంగా విద్యార్థులు బుట్టల తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అలాగే మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రపంచ వాటర్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షురాలు కోయ సుధ పాల్గొన్నారు.



**లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు**

Wed, 23 March 2022
https://epaper.sakshi.com/c/66990667

epaper.eenadu.net

**మైలవరం, న్యూస్‌టుడే:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత గ్రామమైన గణపవరంలో మంగళవారం ప్రాథమిక పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన మినరల్ నీటి చలివేంద్రాన్ని ప్రిన్సిపల్ కె.అప్పారావు ప్రారంభించారు. ప్రోగ్రాం అధికారి శివహరిప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

Date : 23/03/2022 EditionName : ANDHRA PRADESH( KRISHNA ) PageNo :

### డా. లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో " ప్రపంచ నీటి దినోత్సవ " కార్యక్రమం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్కూల్ డ్రాప్ ఔట్స్ మరియు గ్రామ ప్రజల వృత్తి నైపుణ్యాల సర్వే

**మైలవరం, మార్చి 22, శ్రీ విజయ న్యూస్ :** ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా డాక్టర్ లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల దత్తత గ్రామమైన గణపవరం లో కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఏడు రోజుల పాటు స్పెషల్ క్యాంపెయిన్ ను నిర్వహించనున్నారు. అందులో భాగంగా మంగళవారం నాడు గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి శివ హరిప్రసాద్ ఆధ్వర్యంలో మంచినీటి ప్రాముఖ్యతను మరియు వనరుల స్థిరమైన నిర్వహణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రమైన నీరు, పారిశుధ్యం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. అనంతరం ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల తో కలసి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి పదవ తరగతి విద్యార్థుల స్కూల్ డ్రాప్ ఔట్స్ వివరాలను మరియు గ్రామ ప్రజల వృత్తి నైపుణ్యాలను



సర్వే చేశారు. అదేవిధంగా కళాశాల వద్ద ఎండ తీవ్రత దృష్ట్యా ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## Day3: (23/03/2022) Wednesday

## Activity: Swachh Barath in the MPUP School Premises & Awareness program on girl child issues, women rights and Disha

On Day 3 swachh Barath program is done in MPUP School Ganapavaram, college NSS Volunteers along with NSS Program officer Dr B Siva Hari Prasad graced this program. The school premises were completely cleaned by our college NSS Volunteers and cleaned the garbage at school premises. Ms K. Rani Rudrama, Associate Professor of ECE & Saheli club coordinator addressed the girl child about regular issues and women rights and Disa act about their safety and security.






**Awareness program on Girl Child issues by Ms. K Rani Rudrama, Associate Professor, ECE**









**Swachh Barath at MPUP School by NSS Volunteers LBRCE**

**Press Clippings (Day-3)**

ఈనాడు
epaper.eenadu.net

# సేంద్రియ వ్యవసాయం లాభదాయకం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: సేంద్రియ విధానంలో వ్యవసాయం లాభదాయకమని నూజివీడు మామిడి పరిశోధన స్థానం శాస్త్రవేత్త ఆర్.రాజ్యలక్ష్మి తెలిపారు. బుధవారం తుక్కులూరులో డాక్టర్ ఎమ్మార్ అప్పారావు కళాశాల ఆఫ్ పీజీ స్టడీస్ జాతీయ సేవా పథకం విభాగం -1 ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంటమాలజీ సైంటిస్ట్ జి.స్రవంతి, ఉద్యానాధికారిణి ఎం.రత్నమాల పాల్గొని పలు సూచనలు చేశారు. స్థానిక ఎంపీపీఎస్ ఉర్దూ పాఠశాలలో వాలంటీర్లు విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. ఉపాధ్యాయులు మీర్‌ఇస్మాయిల్, ఎన్ఎస్ఎస్ యూనిట్ అధికారి డా.టి.నాగరాజు పాల్గొన్నారు.



తుక్కులూరు ఆర్బీకే వద్ద శాస్త్రవేత్తలతో విద్యార్థులు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మొర్సపూడిలో ఎన్ఎస్ఎస్ విభాగం - 2 ఆధ్వర్యంలో బుధవారం దంత వైద్య శిబిరంతో పాటు, సామాజిక ఆర్థిక గణన కార్యక్రమాన్ని వాలంటీర్లు నిర్వహించారు. 94 మంది పాఠశాల విద్యార్థులకు దంత వైద్య పరీక్షలను డా. రేవంత్, డా. రామచంద్రరావు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు కుమార్, ఎన్ఎస్ఎస్ అధికారి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ భారత్ అందరి బాధ్యత

మైలవరం: స్వచ్ఛ భారత్ ప్రజలందరి బాధ్యత అని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. బుధవారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మండలంలోని గణపవరంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో స్వచ్ఛ భారత్, బాలిక సంరక్షణ అందరి బాధ్యత అంశాలపై అవగాహన కల్పించారు. ప్రోగ్రాం అధికారి శివహరిప్రసాద్, ఉప ప్రిన్సిపల్ హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం: కేతనకొండ ఆర్కే ఇంజినీరింగు కళాశాలలో బుధవారం విజయవాడ లయన్స్ క్లబ్, ఆంధ్ర హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో కళాశాలకు చెందిన 150 విద్యార్థులు రక్తదానం చేశారు. ఆంధ్ర హాస్పిటల్ వైద్యాధికారి అధికారి అచ్యుత్ బాబు, వారి వైద్యఆరోగ్య సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సహకారం అందించారు. కళాశాల ప్రిన్సిపల్ కె.రామకృష్ణ, ఎన్ఎస్ఎస్ యూనిట్ కన్వీనర్ కరుణాకరరావు, గోపాలరావు, వైద్యఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. రక్తదానం చేసిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు.



గణపవరం: రోడ్డు శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

Date : 24/03/2022 EditionName : ANDHRA PRADESH( KRISHNA ) PageNo :

## సంక్షిప్తంగా...

### పిడుగుపడి చూడిగేదె మృతి

**నెమలి(గంపలగూడెం):** 



పిడుగు పడి చూడి గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని నెమలిలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. రైతు వడ్లమూడి నరేంద్రకు చెందిన రూ.70వేలు విలువ చేసే గేదె మృతి చెందింది. ఇంటి వెనుక ఖాళీ స్థలంలో కట్టివేసి ఉంచిన గేదెపై పిడుగు పడినట్లు గ్రామస్తులు తెలిపారు.

### గంపలగూడెంలో అకాలవర్షం

**గంపలగూడెం:** గంపలగూడెంలో బుధవారం రాత్రి అకాలవర్షం కురిసింది. భారీ ఈదురుగాలులతో రాత్రి 7 గంటల నుంచి అరగంట సేపు వర్షం పడింది. ఈ వర్షంతో మిరప, మామిడి రైతులు ఆందోళన చెందారు. ఈదురుగాలుల కారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. గడచిన మూడు రోజులుగా తీవ్ర ఉక్కపోతతో ఆందోళన చెందుతున్న ప్రజలు ఈ వర్షంతో కాస్త ఊరడిల్లారు.

### ప్రణాళికాబద్ధంగా చదివి పరీక్షలకు సిద్ధం కండి

**పెనుగొలను(గంపలగూడెం):** 10వ తరగతి విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదువుకుంటూ పబ్లిక్ పరీక్షలకు సిద్ధం కావాలని ఎంపీడీవో వై.పిచ్చిరెడ్డి తెలిపారు. పెనుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు బుధవారం ఆయన పరీక్షల విషయమై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. మారిన పరీక్ష పేపర్ల విధానంలో విద్యార్థులు పరీక్షలకు సిద్ధపడేలా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు అమలు చేస్తున్న మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేశారు. వంట ఏజెన్సీ మహిళలు మెనూను సక్రమంగా అమలు చేయాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు చంద్రం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తుక్కులూరులో ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం

**తుక్కులూరు(నూజివీడు):** పట్టణంలోని ఎమ్మార్ అప్పారావు కాలేజీ ఆఫ్ పోస్టుగ్రాడ్యుయేషన్ స్టడీస్ ఎన్ఎస్ఎస్ విభాగం–1 ఆధ్వర్యంలో తుక్కులూరులో నిర్వహిస్తున్న సేవా శిబిరం బుధవారం రెండో రోజుకు చేరింది. దీనిలో భాగంగా మామిడి పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయం ప్రాధాన్యతను, లాభాలను రైతులకు వివరించచేశారు. ప్రాథమిక ఉర్దూ పాఠశాల విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించడంతో పాటు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు ఆర్.రాజ్యలక్ష్మి, జి.స్రవంతి, హెచ్‌వో ఎం.రత్నమాల, ఎన్ఎస్ఎస్ అధికారి టి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### స్వచ్ఛభారత్, బాలికా సంరక్షణ అందరి బాధ్యత

**గణపవరం(మైలవరం):** స్వచ్ఛ భారత్, బాలికా సంరక్షణ అందరి బాధ్యత అని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. మైలవరం మండలం గణపవరంలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంపును రెండవ రోజు బుధవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి.శివహరిప్రసాద్ మాట్లాడుతూ స్పెషల్ క్యాంపులో భాగంగా విద్యార్థులు గణపవరం స్కూల్ ఆవరణ, గ్రామ వీధులను శుభ్రం చేశారన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రతపై గోడపత్రికలు, బ్యానర్ల ద్వారా అవగాహన కల్పించాలన్నారు.

### వినతిపత్రం అందజేత

**ఎ.కొండూరు:** గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గిరిజన నాయకులు విజయవాడలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ కుంభా రవిబాబును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటవీ భూములు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న అర్హులైన గిరిజన రైతులకు అటవీ భూముల సాగు హక్కు పట్టాలు మంజూరు చేయించాలని, కిడ్నీ వ్యాధిగ్రస్తులు వైద్యం చేయించుకోవటానికి అదనంగా మరో అంబులెన్స్ ఏర్పాటు చేయాలని, దీప్లానగర్ తండాలో ఆర్వో ప్లాంట్ నిర్మాణ పనులు త్వరితగతిన చేపట్టాలని వినతి పత్రంలో కోరారు. కార్యక్రమంలో ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.నవీన్, గిరిజన సంఘం జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు ధరవాత్ సూర్యానాయక్, బాణావాత్ కొండ, బి.శ్రీనివాసరావు, బి. నాగేంద్రనాయక్, హరి చౌహాన్, బి.నాగరాజు పాల్గొన్నారు.

### మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జి.కొండూరు:** ప్రభుత్వ వైద్యశాలలకు వచ్చే ప్రతి ఒక్కరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సబ్‌కలెక్టర్ సూర్యసాయి ప్రవీణ్ చంద్ అన్నారు. జి.కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా పీహెచ్‌సీలో జరుగుతున్న వైద్య సేవలు, గర్భిణులకు అందిస్తున్న వైద్య సేవలు, వ్యాక్సిన్‌లు, కాన్పులు, పిల్లలకు అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాల వంటి అంశాలపై మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కల్యాణి, ఆశా, ఏఎన్ఎంలతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరూ తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇంతియాజ్ పాషా పాల్గొన్నారు.

### ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులతో అభివృద్ధికి ప్రణాళిక

**కొండపల్లి(ఇబ్రహీంపట్నం):** కొండపల్లి ఎస్టీ కాలనీలో బుధవారం మున్సిపల్ అధికారులు పర్యటించి కాలనీ అభివృద్ధికి అంచనాలు రూపొందించారు. వర్షాకాలంలో కొండలపై వర్షంనీటితో పాటు గ్రామంలో నీరంతా ఎస్టీ కాలనీ వైపు ప్రవహించడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గతంలో కొండపల్లి పర్యటనకు వచ్చిన గిరిజన సంక్షేమశాఖ మంత్రి పుష్పశ్రీ వాణికి సమస్య తెలుపుతూ స్థానిక ఎస్టీ పెద్దలు వినతిపత్రం అందజేశారు. ఆమె ఆదేశాలతో ఎస్టీ కాలనీ అభివృద్ధికి ఎస్టీ సబ్‌ప్లాన్ నుంచి రూ.50 లక్షలు మంజూరు చేయాలని జిల్లా ట్రైబల్‌వెల్ఫేర్ అధికారి రుక్మాంగదయ్యకు ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ పి.శ్రీధర్, ఏఈ గణేష్ అంచనాలు నమోదు చేశారు. ఎస్టీ నాయకులు కాంద్రకొండ గురవయ్య, శంకరరావు, వార్డు కౌన్సిలర్ మొగిలి దయాసాగర్ పాల్గొన్నారు.

**Day4: (24/03/2022) Thursday**
**Awareness Program on "Helmet Usage and Prevention of Road Accidents"**

On Day-4 an Awareness Program was conducted on "Helmet Usage and Prevention of Road Accidents" among public of Mylavaram, in association with Mylavaram Police. Dr B Siva Hari Prasad guided the public about helmet usage and advised the public about the benefits of helmet usage while driving. Mr. Venkata Rami Reddy instructed the public about the cautions required during driving and distributed pamphlets. Mr.S.Srinivasa Rao, Sub-Inspector of police, Mylavaram and other police staff cooperated in the smooth conduct of the event. NSS student volunteers distributed pamphlets and Rose flowers among the people those who were not riding without helmets.







**Police constable and NSS Volunteers creating awareness among usage of Helmet**


National Service Scheme
N.S.S
AP16 DV 1142







**Rally on Traffic rules and guidelines to be followed during special camp**

**Press Clippings (Day-4)**

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి

మైలవరం: హెల్మెట్ విధిగా ధరించి వాహన చోదకులు ప్రాణాలు కాపాడుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. మైలవరం మండలం గణపవరం గ్రామంలో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి.శివ హరిప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వలంటీర్‌లు కరపత్రాలు పంపిణీ చేశారు. మానవహారం ఏర్పాటు చేశారు.

సాక్షి Fri, 25 March 2022
https://epaper.sakshi.com/c/67031423

ఈనాడు
epaper.eenadu.net

### శిరస్త్రాణంపై అవగాహన

**మైలవరం:** ద్విచక్ర వాహన చోదకుడు శిరస్త్రాణం తప్పక ధరించాలని ఎల్బీఆర్‌సీఈ ప్రిన్సిపల్ కె.అప్పారావు పేర్కొన్నారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో గణపవరంలో నిర్వహించిన ప్రత్యేక శిబిరాల్లో ప్రదర్శన నిర్వహించారు. శిరస్త్రాణం ప్రాధాన్యతపై వాహన చోదకులకు అవగాహన కల్పించారు. పీవో శివ హరిప్రసాద్, వాలంటీర్లు పాల్గొన్నారు.

Date : 25/03/2022 EditionName : ANDHRA PRADESH( KRISHNA ) PageNo :

**Day5: (25/03/2022) Friday**
**Activity: Distribution of Exam Kits to Lakireddy Hanimireddy Govt. High school for 10th class students & Awareness on Hyperthermia in summer**

On Day 5 College NSS Unit in Association with LBRCE Alumni Association donated Exam kits like Pad, Pencil, Scale, Eraser, Sharpener, two pens to all students of 155 members. The vice principal sir addressed the students not to get tensions while writing exams. Dr B Siva Hari Prasad, NSS Program Officer created awareness among SSC students how to write exams to get good grade and sequence of steps to be followed while writing exams. On this occasion school Head master Mr. Narayana Rao addressed the students how to get good marks and how to get rid of tension during exams. Dr. K. Harinadha Reddy, Vice Principal of LBRCE Distributed exam kits to students and blessed them.






**Dr K Harinadha Reddy, Vice Principal Donating Exam Kits to LHR Gov High School**







**Rally on creating awareness among Ganapavaram Public regarding Hyperthermia**

**<u>Press Clippings (Day-5)</u>**

# ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు

గణపవరం(మైలవరం): విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని ఎల్‌బీఆర్‌సీఈ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కే. హరినాధ రెడ్డి తెలిపారు. మైలవరం మండలం గణపవరం గ్రామంలో మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శుక్రవారం పదో తరగతి విద్యార్థులకు పరీక్షా విధానంలో మెళకువలు, మంచి ఫలితాలు సాధించడం అనే అంశంపై అవగాహనా సదస్సు జరిగింది. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ హరినాధరెడ్డి మాట్లాడుతూ విద్య ఎంత అవసరమో విద్యార్థులు తమ తల్లిదండ్రులకు తెలియజేయాలన్నారు. ప్రతి విషయాన్ని క్షుణ్ణంగా చదవాలని పరీక్ష రాసే సమయంలో పేపర్‌పై చదివిన దాన్ని మంచిగా రాయాలన్నారు. కార్యక్రమంలో యన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బీ. శివ హరి ప్రసాద్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి Sat, 26 March 2022
https://epaper.sakshi.com/c/67052735

epaper.eenadu.net

## చదువుతోనే మంచి భవిష్యత్

**మైలవరం, న్యూస్‌టుడే :** పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు క్రమపద్ధతిలో చదువుకోవడం ద్వారా మంచి భవిష్యత్ లభిస్తుందని స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ హరనాథరెడ్డి పేర్కొన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష విధానంలో మెళకువలు, మంచి ఫలితాలు సాధించడంపై అవగాహన కల్పించారు. పరీక్షల కిట్లను అందజేశారు. చక్కగా చదవటం ద్వారా ప్రముఖ సంస్థల్లో సీట్లను సాధించి ఉన్నత స్థానాలకు ఎదగవచ్చని సూచించారు. ప్రధానోపాధ్యాయుడు నారాయణరావు, వాలంటీర్లు పాల్గొన్నారు.

Date : 26/03/2022 EditionName :
ANDHRA PRADESH( KRISHNA )
PageNo :

**Day6: (26/03/2022) Saturday**
**Activity: Medical camp at MPUP High School Children (Pediatric) & Awareness on Covid 19.**

On Saturday Day 6 College NSS Unit under special camp organized a medical camp to school children at MPUP School Ganapavaram. Dr J. Prakash, M.D Pediatrician attended the camp and checked all the children and asked about their health, food and hygiene, Dr praksh garu addressed the students for food and nutrition and diet they are following and told the students to eat egg daily and to have one glass of milk every day. Dr B Siva Hari Prasad, NSS Program officer organized some games to the students to issue gifts on valedictory program.






**Dr J prakash Garu checking the school children and giving medicines**

# వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే రోగాలు దూరం

**గణపవరం(మైలవరం):** వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటే రోగాలు దరిచేరవని ప్రభుత్వ ఆసుపత్రి పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాశ్ తెలిపారు. మైలవరం మండలం గణపవరం గ్రామంలో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపులో శనివారం ఎంపీయూపీ పాఠశాల, అంగన్‌వాడీ విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి కృషి చేయాలన్నారు. భోజన సమయంలో, ఇతర పదార్థాలు తినే సమయంలో చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని, పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ బి.శివహరిప్రసాద్, వలంటీర్‌లు పాల్గొన్నారు.

**ఎల్బీఆర్‌సీఈలో ముగిసిన శిక్షణ**

విద్యార్థులు చదువుతో పాటు సాఫ్ట్‌వేర్ అప్లికేషన్స్ రూపకల్పన, ఇండస్ట్రీలో డిమాండ్ ఉన్న కోర్సులను నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ ప్రయత్నాలలో సఫలమవుతారని ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అప్పారావు తెలిపారు. మైలవరం లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగంలో ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఏపీఎస్ఎస్‌డీసీ, కంప్యూటర్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన అప్లికేషన్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ శనివారం ముగిసింది. ఐటీ విభాగాధిపతి డాక్టర్ బి.శ్రీనివాసరావు, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వై.విజయభాస్కరరెడ్డి, ఏపీఎస్ఎస్‌డీసీ ట్రైనర్లు కృష్ణ, వరప్రసాద్, గోపాల్ పాల్గొన్నారు.

సాక్షి
Sun, 27 March 2022
https://epaper.sakshi.com/c/67075306

# ఎల్ బి ఆర్ సి ఈ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్

**మైలవరం, మార్చి 26, శ్రీ విజయ న్యూస్ :** డాక్టర్ లక్కిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో క్యాంప్ 6 వ రోజు శనివారం మైలవరం మండలం గణపవరం గ్రామం లోని ఎం పి యు పి పాఠశాల మరియు అంగన్వాడి నందు విద్యార్థిని విద్యార్థులకు ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మైలవరం ప్రభుత్వ వైద్యశాల చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాష్ పాల్గొన్నారు . ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోగ నిరోధక శక్తిని పెంపొందించుకోవడానికి కృషి చేయాలని, భోజనం చేసే సమయంలో, ఇతర పదార్థాలు తినే సమయంలో చేతులు శుభ్రంగా ఉండాలని, పరిశుభ్రంగా ఉంటూ పౌష్టిక ఆహారాన్ని తీసుకుంటే రోగాలు దరిచేరవని, ఈ క్రమంలో 108 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె అప్పారావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై వ్యక్తిగత శ్రద్ధ కనబరచాలని, కాచి వడబోసిన నీరు తాగడం వలన అనారోగ్యం దరిచేరదని తెలియజేశారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి శివ ప్రసాద్ మాట్లాడుతూ తమ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఎల్లప్పుడు ప్రజలను చైతన్యపరిచే విధంగా అవగాహన సదస్సులు మరియు వివిధ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు చేరువ అవుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. పాఠశాల నందు వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు పాఠశాల హెచ్ఎం సుప్రియ కళాశాల మేనేజ్మెంట్ కు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కి, ఎన్ఎస్ఎల్ వాలంటీర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



**Day7: (27/03/2022) Sunday**

**Activity: Valedictory of NSS Special Camp at Ganapavaram Village & Dental camp**

On Day 7 closing ceremony of NSS Special Camp, Dental camp is arranged for school children and prizes are distributed to children and Dr Elizibeth Saranya from Indian Red Cross Society came to MPUP School for Checking teeth of school children if any major problem suggested them to come to hospital in Vijayawada. During the camp athletics are conducted in school and prizes were distributed to winners and runners along with that merit students are also given gifts.







HM : 8978719162
ANM : 9010188255
LAKIREDDY BALI REDDY COLLEGE OF ENGINEERING (AUTONOMOUS)
INDIAN RED CROSS SOCIETY
Krishna District
FREE DENTAL CHECK UP CAMP
NSS-UNIT
(National Service Sccheme)
NSS Unit No. : 90214603
SPECIAL CAMP PROGRAM
-03-2022 to 27-03-2022
Adopted Village :


బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల (అటానమస్)
మైలవరం, కృష్ణాజిల్లా.
NSS






**NSS Program Officer** **Principal**